



Tweet

# అమెరికా తెలుగు సంబరాలలో నాట్స్ సాహిత్య సౌరభం

June 24, 2013

డల్లాస్, జూన్ 24: భాషే రమ్యం-సేవే గమ్యం మకుటంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) డల్లాస్‌లో జూలై మొదటివారంలో మూడవ తెలుగు సంబరాలకు సన్నాహాలు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సాహిత్య వేదికను కూడా నిర్వహిస్తున్నారు.

తెలుగు సంబరాలలో భాగంగా డల్లాస్‌లో ఐదు, ఆరవ తేదీలలో సాహిత్య సౌరభం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఇందులో సమకాలీన భాషపై చర్చ, సంగీత నవ అవధానం, పుష్పాంజలి, మాబాణి-మీ వాణి, తెలుగు కార్టూన్లు, స్వీయ కవితా విన్యాసం మొదలైన కార్యక్రమాలు జరగ నున్నాయి. ఈ కార్యక్రమాలకు అనంత్ మల్లవరపు సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్నారు.

జూలై ఐదవ తేదీ (శుక్రవారం)న జరిగే సాహిత్య కార్యక్రమంలో మధ్యాహ్నం ఒంటిగ ంటకు తెలుగులో వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 150 వ జయంతి జరుగుతుంది. అనంతరం సమకాలీన భాష-తీరు తెన్నులు (ప్రచురణ - ప్రసార మాధ్యమాలు-సినిమా-మాండలికాలు) అనే అంశంపై చర్చా కార్యక్రమం జరుగుతుంది. ఇందులో ఆధ్రజ్యోతి సంపాదకుడు కె. శ్రీనివాస్, సినిమా సంభాషణల రచయిత కోన వెంకట్, సినిమా గేయ రచయిత చంద్రబోస్, విద్యావేత్త గుణశేఖట్, తెలుగు ప్రొఫెసర్ అఫ్సర్, రచయిత్రి కల్పన పాల్గొనే ఈ కార్యక్రమానికి అనంత్ మల్లవరపు సంధాతగా వ్యవహరిస్తారు.

ఆ తర్వాత సంగీత నవ అవధానం-నవరసభరిత ప్రత్యేక అవధాన కార్యక్రమం జరుగుతుంది. దీనికి రమణ జువ్వాడి సంధాతగా వ్యవహించే ఈ కార్యక్రమంలో సంగీత నవ అవధాన సృష్టికర్త డాక్టర్ మీగడ రామలింగస్వామి పాల్గొంటారు. అనంతరం స్వీయ కవితా విన్యాసం, సాహిత్య పోటీ విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుంది. ఇందులో రవి వీరెల్లి, సుబ్బలక్ష్మి, నిమ్మగడ్డ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి శారద సింగిరెడ్డి సంధాతగా వ్యవహరిస్తారు.

జూలై ఆరవ తేదీ (శనివారం) మధ్యాహ్నం ఒంటి గంటకు కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి శత జయంతి-పుష్ప నీరాజనం ఉంటుంది. శ్రీనాథ్ జంధ్యాల సంధాతగా వ్యవహరించే ఈ కార్యక్రమంలో అయ్యిరాజు సుందర రామకృష్ణ పాల్గొంటారు. ఆ తరువాత జరిగే మా బాణి-మీ వాణి అనే కార్యక్రమంలో ఆశువుగా సినీ గేయ రచన ఉంటుంది. ఇందులో చంద్రబోస్, సిరాశ్రీ, రసరాజు, వడ్డేపల్లి కృష్ణ పాల్గొనే ఈ కార్యక్రమంలో గాయకుడు మహారాజపురం రాము, సంధాతగా రమణ జువ్వాడి పాల్గొంటారు. ఈ తర్వాత నసీమ్ షేక్ సంధాతగా కార్టూనిస్టు శ్రీధర్‌తో శ్రీధర్ రావు పోచంపల్లి ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం సాహిత్య సేవలో భా.వ.లు (భావీ వదాన్యులు) అనే కార్యక్రమంలో అనంత్ మల్లవరపు సంధాతగా, డాక్టర్ గురవారెడ్డి, వరప్రసాద రెడ్డి పాల్గొంటారు. ఆ తర్వాత పద్యవాణీ విన్యాసం కార్యక్రమాన్ని సంధాతగా సురేష్ కాజ నిర్వహిస్తారు. ఇందులో సమైక్య భారతి సత్యనారాయణ, డి.ఎస్. దీక్షిత్, గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొంటారు.


## RELATED NEWS

- అమెరికా తెలుగు సంబరాలలో నాట్స్ సాహిత్య సౌరభం
- ఎన్ఆర్ఐలు రాజకీయాలలోకి రావాలి : టీడీపీ ఎంపీ మోదుగుల
- నాట్స్ సాహిత్య పోటీల విజేతలు వీరే
- నెవాడాలో రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రవాసి మృతి
- నాట్స్ తెలుగు సంబరాలకు సన్నాహాలు

More Articles...

## HEADLINES

- కేసీఆర్, హరీష్‌రావు, విజయశాంతిలపై కోర్టులో పిల్
- తెలుగు బాధితులను ఆదుకోడానికి వచ్చా : చంద్రబాబు
- జాతీయ విపత్తును రాజకీయం చేయడం తగదు : సీఎం
- ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య : ప్రధాని మన్మోహన్
- ధర్మాన వ్యవహారంపై సుప్రీం కోర్టుకు సీబీఐ

More Articles...




Copyright © 2013 andhrajyothy.com. All rights reserved.